# అధికార దుర్వినియోగం తో పల్లా గెలిచిండు

-జనగామ అభివృద్ధి కోసం కృషి చేస్తా....
- కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే నాకు సర్వస్వం....
డీసీసీ అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

అధికార దుర్వినియోగం తో పల్లా గెలిచిండు తప్ప నిజాయితీ గా లేదని,నైతికంగా నేనే గెలిచానని డీసీసీ అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు.మంగళవారం డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అనేక తప్పులు చేశారని మోసాలు అధికార దుర్వినియోగం అనగా విచ్చలవిడిగా డబ్బులు పంచి బోగస్ ఓట్లు నమోదు చేసుకొని అలాగే కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్న ఆరువేల ఓట్లను తొలగించి 24 వేల ఓట్లు కాంగ్రెస్కు పడకుండా చేశారని నైతిక విజయం నాదే అని అన్నారు.24 వేల ఓట్లలో పల్లా 16 వేల ఓట్లతో గెలిచాడని,అందులో 6 వేల ఓట్లు కాంగ్రెస్ పార్టీకి చెందిన వారివి కాగా 18 వేల బోగస్ ఓట్లు నమోదు చేయించాడని16 వేల ఓట్లతో నియోజక వర్గ ప్రజలు నన్ను గెలిపించారని ఇది న్యాయం,ధర్మం అన్నారు.పల్లా ది అధికార దుర్వినియోగం తప్ప ఇంకేం కాదని,బోగస్ ఓట్లను నిరూపిస్తా ....నేను నిరూపిస్తే పల్లా ....నువ్వు రాజీనామాకు సిద్ధమా అని సవాల్ విసిరారు. తెలంగాణా ఉద్యమంలో లేని వ్యక్తి పల్లా అని,తెలంగాణ ఇచ్చింది సోనియా గాంధీ,కాంగ్రెస్ పార్టీ అని, తెలంగాణా వచ్చాక లబ్ది పొందింది భూ కబ్జాదారులు,భూ దొంగలు, తెలంగాణా వ్యతిరేకులు అని విమర్శించారు.ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన ఎమ్మెల్యే అవినీతికి పాల్పదుతున్నాడని, ఎన్నికల్లో గెలుపోటములు సహజం అని,నన్ను,కాంగ్రెస్ పార్టీని నమ్మి కాంగ్రెస్ పార్టీ జెండా ఎత్తుకొని పని చేసిన కార్యకర్తలు నాకు ముఖ్యం అన్నారు.ఓటు వేసిన నియోజకవర్గ ప్రజల కోసం ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేయడానికి సాయ శక్తుల కృషి చేస్తానని,అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు.నియోజకవర్గ అభివృద్ధి కోసం స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి పొంగులేటి ల సహాయంతో జనగమకు 25 కోట్లు రాగా,జనగామ నియోజక వర్గ అభివృద్ధి కోసం 10 కోట్ల రూపాయలు విడుదల అయ్యాయని అందులో పట్టణ అభివృద్ధి,సుందరీకరణ కోసం 1 కోటి




45 లక్షలు,జనగామ రూరల్ మండలాలకు సిసి రోడ్ల నిర్మాణం,వివిధ పాఠశాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం మొత్తం మూడు కోట్ల 90 లక్షలు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు.విద్య మౌలిక సదుపాయాల కల్పన కోసం శ్రద్ధ తీసుకొని రానున్న నాలుగు సంవత్సరాలు ప్రాంత అభివృద్ధి కోసం మరిన్ని నిధులు తెచ్చేందుకు కూడా సిద్ధంగా ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో

జనగామ సీనియర్ నాయకులు పీసీసీ సభ్యులు

చెంచారపు శ్రీనివాస్ రెడ్డి,సర్వల నర్సింగరావు,మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిర,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శివరాజ్ యాదవ్,16వ వార్డు కౌన్సిలర్ గాదేపాక రామచంద్రం,వంగాల కల్యాణి,బొట్ల నర్సింగరావు,మేడ శ్రీనివాస్, ఆలేటి సిద్దిరాములు,డీసీసీ కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి,లింగాల నర్సిరెడ్డి,చెంచారపు కరుణాకర్ రెడ్డి,జమాల్ షరీఫ్,వేముల మల్లేశం,గొలుసుల దుర్గేష్,అండాలు,మున్నీ బేగం,సంజీవ రెడ్డి,మచ్చ ప్రవీణ్, మిద్దెపాక స్టాలిన్,తదితరులు పాల్గొన్నారు.

# సేవ ధృక్పతంతో ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరం...

ప్రజా గొంతుక ఓదెల :

ఓదెల మండలంలో లోని కనగర్తి గ్రామంలో మంగళవారం శ్రీవాణి డిగ్రీ – పీజీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిభిరం ప్రారంభోత్సవ కార్యక్రమం కనగర్తి దాసరి పద్మ హన్మయ్య జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ ఆవరణలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఓదెల మండల ఎం.పీ.పీ రేణుకా దేవి మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని కాబట్టి ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యం ఏర్పరుచుకుని దానికి అనుగుణంగా ప్రణాళిక చేసుకొని లక్ష్యం చేరుకోవాలని అదేవిధంగా ప్రతి పనిని కూడా కష్టంతో కాకుండా ఇష్టంతో చేయాలి అని తెలపడం జరిగింది. విద్యార్థులు సేవా ధృక్పథంతో ఉండాలని తెలపడం జరిగింది .ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన ఓదెల జడ్పి.టి.సి గంట రాములు మాట్లాడుతూ,, సమాజంలో సేవాభావం కొరవడిందని మీరు చేసే జాతీయ సేవ వలన ప్రతి ఒక్కరిలో సేవాభావం పెంపొందాలని ఆశిస్తున్నానని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక మాట్లాడుతూ ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరం ద్వారా నేటి నుంచి వారం రోజుల పాటు కనగర్తి గ్రామంలో ఇంటింటి సర్వే తోపాటు కొన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు రమేష్ గ్రామపంచాయతీ కార్యదర్శి సందీప్, కళాశాల ప్రిన్సిపాల్ బండారి.కమలాకర్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రవణ్, అధ్యాపకులు అంబాల కుమార్,



జంగ సంతోష్, సురేష్, భరత్, రజిత మేడం,ఇత్యాల.బాపురావు, తుడి.రాజు ,సాధిక్, దాసరి కుమార్, కోడం స్వామి ,ఇత్యాల.శ్రీనివాస్ విద్యార్ధి విద్యార్థినిలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# మేడారం మహా జాతరకు పర్యాటక శాఖ సకల ఏర్పాట్లు పూర్తి




## హైదరాబాద్ నుంచి మేడారం వరకు వీ.ఐ.పీ దర్శనంతో హెలికాప్టర్ సర్వీసులు ఏర్పాటు

ప్రజాగొంతుక న్యూస్/ ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు : మేడారం మహా జాతరకు పర్యాటక శాఖ తరపున సకల ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే కుంభమేళా వంటి మేడారం మహా జాతర లో పర్యాటక శాఖ తరపున అనేక ఏర్పాట్లు చేయనైనది.

మేడారం మహా జాతర సందర్భంగా హైదరాబాద్ నుంచి మేడారం వరకు విఐపి దర్శనం చేయించి, మళ్ళీ హైదరాబాద్ లో దించే హెలికాప్టర్ సర్వీసులను భక్తుల సౌకర్యార్థం పర్యాటకశాఖ ఏర్పాటు చేయడం జరిగింది. దేశంలో ఈ స్థాయిలో జరిగే మరే జాతరలో కూడా ఇలాంటి హెలికాప్టర్ సర్వీసులు లేవని, మేడారం జాతరలో మాత్రం ఐదవ సారి సైతం హెలికాప్టర్ సేవలను ఏర్పాటు చేశారు.

మేడారం మహా జాతరకు వచ్చే వివిఐపీ, విఐపీల వసతి, భోజన ఏర్పాట్లను హరిత మేదారం వద్ద ఏర్పాటు చేశారు. పర్యాటకశాఖ ఆధ్వర్యంలో ఉన్న హరిత రామప్ప , హరిత గట్టమ్మ , హరిత లక్నవరం హరిత తాడ్వాయి, హరిత భవత హోటల్ లో ఏర్పాట్లు చేయడం జరిగింది. హరిత హోటల్ మేడారం వద్ద గల ఆదివాసి మ్యూజియం ప్రాంగణంలో పర్యాటకశాఖ ఆధ్వర్యంలో ఛాయాచిత్ర ప్రదర్శన, పర్యాటక సమాచార కేంద్రం ఏర్పాటు చేశారు. హరిత గ్రాండ్ హోటల్ ప్రాంగణం లో ఆదివాసుల జీవన విధానం తెలిసే విధంగా ట్రైబల్ హట్స్ ఏర్పాటు చేశారు. అదేవిధంగా మేడారం హరిత హోటల్ గ్రాండ్ సమావేశం మందిరంలో కేంద్ర ప్రభుత్వ టెక్స్ టైల్ మరియు హ్యాండ్లూమ్ మంత్రిత్వ శాఖ ద్వారా చేనేత వస్త్ర ప్రదర్శన ఏర్పాటు చేశారు.



# నూతన ఏసిపి ని కలిసిన జక్కలి ఐలయ్య యాదవ్



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ నూతన ఏసిపి గా బాధ్యతలు స్వీకరించిన పి మధుసూదన్ రెడ్డి నీ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మరియు మునుగోడు నియోజకవర్గం ఇంచార్జీ జక్కలి ఐలయ్య యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి ఏసిపి కి బోకే ఇచ్చి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ఎం డి హాన్ను బాయ్,భువనగిరి పార్లమెంట్ పారి కార్యదర్శి శిలివెరు నరసింహా,మండల పార్టీ ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్,చౌటుప్పల్ పట్టణ కార్యదర్శి ఎస్ డి వహీద్,, యాట వెంకటేశం ,తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సై బి.మహేష్ ను మర్యాదపూర్వకంగా కల్సిన కాంగ్రెస్ నాయకులు




పెద్దవంగర ఫిబ్రవరి 20(ప్రజా గొంతుక )

బదిలీ పై పెద్దవంగర మండల నూతన ఎస్సై గా వచ్చిన బానోత్ మహేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం ఇచ్చి శాలువా తో సన్మానించిన కాంగ్రెస్ మహబూబాబాద్ జిల్లా ప్రధానకార్యదర్శి ముత్యాల పూర్ణచందర్,మాజీ వైస్ ఎంపిపి శ్రీరాం జగదీష్,ఆర్ ఎమ్ పి దండే రమేష్, విద్యాకమిటి చైర్మన్ సుంకరి అంజయ్య,నాయకులు చెరుకు వరద రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సోయం గంగులు చారిత్రక నవల ఆవిష్కరణ సభ




ప్రజా గొంతుక ఫిబ్రవరి 20 అశ్వరావుపేట నియోజకవర్గం

ప్రతినిధి గడ్డం వెంకటేష్

దమ్మపేట మండలంలో తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ఖమ్మం,నల్లగొండ,వరంగల్ జిల్లాలోఎందరో సామాన్యుల,అసమానులుగా పోరాటములలో ఎదిగారు, నిలిచారు వారిలో దమ్మపేట మండలం జమీదారు బంజర గ్రామవాసి సోయం గంగులు ఆనాటి పాల్వంచ తాలూకాలో కమ్యూనిస్టు వీరుడు,కోయ జాతి బిడ్డడు, సోయం గంగులు చారిత్రక నవల ఆవిష్కరణ సభ గుర్రం అచ్చయ్య అధ్యక్షతన సోయం గంగులు స్వగ్రామం, జమేదారు బంజరులో జరిగిన సభలో ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.ఈ ప్రాంతంలో నైజం మజాకార్లకువ్యతిరేకంగా,జమీందారులకు వ్యతిరేకంగా,యూనియన్ సైన్యాలకు వ్యతిరేకంగా,ప్రజా పోరాటాలు నిర్వహించాడు గెరిల్లా వీరుడుగా ప్రఖ్యాతి పొందాడు ప్రజల మన్నలను పొందిన కోయ జాతి వీరుడు అని అన్నారు కామ్రేడ్ సోయం గంగులను 1951 మార్చి27-29మధ్యన యూనియన్ సైన్యాలు కాల్చి చంపారని అన్నారు అలాంటి మహనీయుని చరిత్ర ఈనాటి యువతకు ఆదర్శం కావాలని ఆ అమృడి ఆశయాలను ఈనాటి యువత ముందుకు తీసుకెళ్లినాడే సోయం గంగులకు నిజమైన నివాళి అని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కెచ్చల రంగారెడ్డి, రాయల సుభాష్ చంద్రబోస్ మెమోరియల్ ట్రస్ట్ జనరల్ సెక్రెటరీ పుసులూరి నరేంద్ర, ఆళ్ల రామారావు,వి మనోహర్ రాజు,సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వరరావు,రేపాకుల శివలింగం,రచయిత పదం అనసూయ,శిరం శెట్టి కాంతారావు,రామ్మోహన్ రావు, సాగర్,సిపిఎంఎల్ ప్రజాపంద జిల్లా నాయకులు అమర్లపూడి రాము,గోకినపల్లి ప్రభాకర్,కంగాల కన్నయ్య,కల్లూరి కిషోర్,వాసం బుచ్చిరాజు,సున్నం జగన్,ఊకె మహేష్,కాకా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.